# సాకారం కానున్న రైతుల కల

- డాక్టర్ వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌తో ఎంతోమేలు
- వెటర్నరీ యూనివర్సిటీకి రూ.1.08 కోట్లు చెల్లింపు
- అన్ని సదుపాయాలతో మోడల్ టమాట మార్కెట్ నిర్మాణం
- చెన్నై–బెంగళూరు నగరాలకు మార్కెటింగ్ సదుపాయం
- వాహనాల రాకపోకలకు వంద అడుగుల రోడ్లు


మోడల్ టమట మార్కెట్ పనులను పరిశీలిస్తున్న అధికారులు(ఫైల్)

**పలమనేరు సమీపంలో చెన్నై– బెంగళూరు జాతీయ రహదారికి ఆనుకుని క్యాటిల్‌ఫామ్ వద్ద డాక్టర్ వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ టమాట మార్కెట్ నిర్మాణంతో ఈ ప్రాంత రైతుల దశాబ్దాల కల నెరవేరనుంది. ఎస్వీ వెటర్నరీ వర్సిటీకి చెందిన 33 ఎకరాల భూమిని మార్కెట్ నిర్మాణం కోసం మార్కెటింగ్‌శాఖ కొనుగోలు చేసింది. రూ.1.45 కోట్లకు గాను ఇప్పటికే రూ.1.08 కోట్లను వర్సిటీకి చెల్లించింది. భూ బదలాయింపు ప్రక్రియ పూర్తికాగానే ఇక్కడ నిర్మాణాలు మొదలు కానున్నాయి. నిర్మాణం పూర్తయితే మూడు రాష్ట్రాల వ్యాపారులు రావడంతో గిట్టుబాటు ధర లభించడం ఖాయం. రైతుల కోసం క్యాంటీన్లు, విశ్రాంతి గదులు నిర్మించనున్నారు. పక్కనే పశువులు, గొర్రెల వారపు సంతలుంటాయి.**


**పలమనేరు:** జిల్లాలోనే మోడల్‌గా ఉండాలనే లక్ష్యంతో 33 ఎకరాల్లో సువిశాలంగా అన్ని హంగులతో టమాట మార్కెట్ భవనాలను నిర్మించనున్నారు. ఇప్పటికే డిజైన్ స్కెచ్‌ను సైతం సిద్ధం చేశారు. ఈ మార్కెట్ నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత టమోటా రైతులకు మార్కెటింగ్ పెరిగి మూడు రాష్ట్రాల వ్యాపారులు రావడంతో గిట్టుబాటు ధర లభించడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ ప్రాంతం అటు బెంగళూరు, ఇటు చెన్నై మహానగరాలు దగ్గరగా ఉండడం వాటిని కలిపే జాతీయ రహదారి పక్కనే ఉండడం కలిసొచ్చే అంశంగా మారింది.

**నిర్మాణం ఇలా..**

హైవేకు ఆనుకుని వాణిజ్య సముదాయాలను నిర్మించనున్నారు. మార్కెట్‌లో టమటా మండీలన్నీ ఓ వైపు, ఇతర కూరగాయల మండీలు మరో వైపు ఉండేలా డిజైన్ చేశారు. మార్కెట్‌లో వాహనాల లోడింగ్, రైతులు తీసుకొచ్చే కూరగాయల వాహనాల కోసం 100 అడుగుల రోడ్లను నిర్మించనున్నారు. మార్కెట్ వచ్చిన కూరగాయలకు అక్కడికక్కడే ప్యాకింగ్, గ్రేడింగ్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. రైతుల సౌకర్యార్థం క్యాంటీన్లు, రైతు విశ్రాంతి గదులు తదితరాల నిర్మాణాలు ఉంటాయి. దీనికి సమీపంలోనే పశువులు, గొర్రెల వారపు సంతలుంటాయి. జిల్లాలోనే దీన్ని మోడల్ మార్కెట్‌గా చేయాలనే సంకల్పంతో మార్కెటింగ్ శాఖ భావిస్తోంది. ఆశాఖ ఉన్నతాధికారులు పలుమార్లు ఇక్కడికొచ్చి పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకుంటున్నారు.

**బయటి రాష్ట్రాల వ్యాపారులు వచ్చే అవకాశం**

ఈ ప్రాంతం నుంచి ఎక్కువగా టమాటా చెన్నైతోపాటు తమిళనాడులోని పలు జిల్లాలకు ఎక్కువగా ఎగుమతి అవుతోంది. ఇక్కడికి తమిళ వ్యాపారులు వస్తేనే ధరలు బాగా పలుకుతాయి. ప్రస్తుతం వీరు ఎక్కువగా కర్ణాటకాలోని వడ్డిపల్లె మార్కెట్‌కు వెళుతున్నారు. ఇక్కడ మార్కెట్ నిర్మాణం పూర్తయితే పెద్దసంఖ్యలో బయటి వ్యాపారులు రావడం ఖాయం. మార్కెట్‌కు ఆనుకుని చెన్నై– బెంగళూరు, కృష్ణగిరి– అనంతపూర్ జాతీయ రహదారులున్నాయి. మార్కెట్ నిర్మించనున్న ప్రాంతం నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలో చైన్నై–బెంగళూరు సిక్స్‌ట్రాక్ ఎక్స్‌ప్రెస్ హైవే పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ పనులు వచ్చే 2024కల్లా పూర్తి కానున్నాయి. దీంతో రోడ్ కనెక్టివిటీ పెరిగి సరుకు రవాణాకు ఈ ప్రాంతం అనుకూలంగా ఉంటుంది. దీంతో రైతుకు మార్కెటింగ్ సౌలభ్యం పెరిగి రైతులకు మంచి ధర లభించే అవకాశాలున్నాయి.


ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నమూనా


పలమనేరు ప్రాంతంలో పండిన నాణ్యమైన టమాటాలు

**రైతులకు గిట్టుబాటు ధర**



ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మదనపల్లె తర్వాత ఎక్కువగా టమాటాను సాగుచేసేది పలమనేరు ప్రాంతంలోనే. ఇక్కడనుంచి ఎక్కువగా తమిళనాడుకు ఎగుమతి అవుతుంటాయి. ఇప్పుడు అక్కడి వ్యాపారులు కర్ణాటకకు వెళుతున్నారు. అదే హైవే పక్కన అన్ని సౌకర్యాలతో మార్కెట్‌ను ఏర్పాటు చేస్తే టమటా వ్యాపారం మరింత ఊపందుకుంటుంది. రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుంది. అందుకే దీన్ని జిల్లాలోనే మోడల్ మార్కెట్‌గా చేయాలని ప్రయత్నం చేస్తున్నాం.
– వెంకటేగౌడ, ఎమ్మెల్యే, పలమనేరు

**ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది**



అన్ని వసతులతో విశాలమైన రోడ్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం ఉంటుంది. ముఖ్యంగా హైవేకి ఆనుకుని ట్రాఫిక్ సమస్యలేని చోట మార్కెట్ ఉంటుంది. దీంతో రైతులు సరుకు తీసుకురావాలన్నా, వ్యాపారులు సరుకు తీసుకెళ్లాలన్నా సౌకర్యంగా ఉంటుంది. భూమికి సంబంధించి మార్కెటింగ్‌శాఖ నుంచి నిధులను బదిలీచేశాం. మరో రెండునెలల్లో పనులు పూర్తిస్థాయిలో మొదలవుతాయి.
–హేమంత్‌కుమార్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్, పలమనేరు

## క్లుప్తంగా

### మున్సిపల్ కమిషనర్ బాధ్యతల స్వీకరణ

**కుప్పం:** మున్సిపల్ కమిషనర్‌గా నరసింహ ప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న రవిరెడ్డి నగరి మున్సిపాలిటీ రెవెన్యూ అధికారిగా బదిలీ అయ్యారు. పుంగనూరు మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న నరసింహప్రసాద్ ఎఫ్ఏసీ (ఫుడ్ అడిషనర్ చార్జ్)గా కుప్పానికి వచ్చారు.

### సచివాలయం తనిఖీ

**పెద్దపంజాణి:** మండలంలోని రాజుపల్లె గ్రామ సచివాలయాన్ని ఎంపీడీఓ టి. శ్రీనివాస విశ్వనాథ్ సోమవారం తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. సచివాలయం ద్వారా లబ్ధిదారులకు అందజేస్తున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. స్పందన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఆయన వెంట పీఎస్ శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నేత శంకర్ రెడ్డి ఉన్నారు.

### ఎమ్మెల్సీ సంతాపం


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ భరత్

**కుప్పం:** మున్సిపాలిటీ పరిధిలోని సామగుట్టపల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత బాబు (47) మృతిపై ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ చైర్మన్ సుధీర్ సంతాపం వ్యక్తం చేశారు. మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈయన గతంలో మార్కెట్ డైరెక్టర్‌గా పనిచేశారు.

### జాగ్రత్తలు తప్పనిసరి

**బైరెడ్డిపల్లి:** గర్భిణులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి విజయ్‌చంద్ర అన్నారు. సోమవారం బైరెడ్డిపల్లె పీహెచ్‌సీలో మహతీ ఫౌండేషన్ సహకారంతో గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గర్భం దాల్చిన వెంటనే అంగన్‌వాడీ కేంద్రంలో పేరు నమోదు చేసుకుని పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పు చేసుకోవడం సురక్షితమని చెప్పారు. తల్లిపాల ప్రాముఖ్యతపై వివరించారు.

### కవులకు ప్రశంసాపత్రం


ప్రశంసాపత్రాలు పొందిన కవులు

**వి.కోట:** తిరుపతి మహతి ఆడిటోరియంలో రెండు రోజుల పాటు సాంస్కృతిక సేవా సంస్థ, ఇంద్రాణి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా ప్రపంచ సాహితీ బ్రహ్మోత్సవాలు నిర్వహించాయి. మండలంలోని ఎల్లాగరం ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు కొఠారి వెంకటరత్నం, బాలుర ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు శాంతకుమారి(కవి) తమ గాన సాధనలో భాగస్వాములయ్యారు. నిర్వాహకులు వారికి జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందించారు.

### వైఎస్సార్ బీమా అందజేత


నగదు అందిస్తున్న నాయకులు

**శాంతిపురం:** స్థానిక అబకలదొడ్డి కాలనీలో అనారోగ్యంతో మృతి చెందిన కార్తీకమ్మ(34) కుటుంబానికి వైఎస్సార్ బీమా ద్వారా తక్షణ ఆర్థిక సాయం అందించారు. సోమవారం మృతదేహానికి నివాళులర్పించిన వైస్ ఎంపీపీ పట్టాభి, మురుగేష్ మృతురాలి బంధువులకు రూ.10 వేలను తక్షణ సాయంగా అందించారు. మిగతా రూ.90 వేలు నామినీ బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందని చెప్పారు.

### గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించండి


సమావేశానికి హాజరైన దళిత సంఘ నేతలు

**రామకుప్పం:** మండలంలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్సీ, ఎస్టీ మ్యానిటరింగ్ సభ్యులు కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఎంపీపీ సుబ్రమణ్యం అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ మ్యానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. పలు సమస్యలను సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. గ్రామాల్లో తాగునీటి సరఫరా కోసం సర్పంచ్‌లు చొరవ తీసుకోవాలని కోరారు. రామకుప్పంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీలో దళితులకు పట్టాలు ఇవ్వాలని కోరారు. మండలంలో ఎస్సీ, ఎస్టీలపై దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దళితవాడల్లో తాగునీరు, రోడ్లు, శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి, తహసీల్దార్ మురళి, ఎంపీడీఓ రాధాకృష్ణ, ఎస్ఐ కృష్ణయ్య, దళిత సంఘాల నేతలు వెంకటేష్, సతీష్, నవీన్, రాజగోపాల్, ఉదయ్, గోవిందప్ప, రాఘవేంద్ర, రమేష్ పాల్గొన్నారు.

## కోవిడ్‌పై మాక్‌డ్రిల్


ఆక్సిజన్ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న డీఎంఓ

**పలమనేరు:** పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో సోమవారం కోవిడ్ మాక్‌డ్రిల్ నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు ఆస్పత్రిలో అందుబాటులోని ఆక్సిజన్ బెడ్లు, వెంటిలేటర్లు, కోవిడ్ పరీక్షలపై ఆస్పత్రి సూపరిండెంటెంట్ హరగోపాల్‌తో చర్చించారు. రోగులకు పరీక్షలు, చికిత్సలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఆరోగ్య విస్తరణ అధికారి జయశంకర్ పాల్గొన్నారు.

## స్పందన సమస్యలకు తక్షణ పరిష్కారం


సమస్యలు తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్‌పర్సన్

**పలమనేరు:** స్పందనలో వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర అధికారులను ఆదేశించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వాటిని ఆయా శాఖల అధికారులకు పంపారు. వినతులను నిర్లక్ష్యం చేయకుండా పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు.

## గైనకాలజిస్టుకు సన్మానం

**గుడుపల్లె:** దేశ విదేశాల్లో వైద్య సేవలు అందించిన గైనకాలజిస్ట్ క్రిష్ణను బెంగళూరు సొసైటీ ఆఫ్ గైనకాలజిస్టులు సోమవారం ఘనంగా సన్మానించారు. 45 ఏళ్ల పాటు పీఈఎస్ మెడికల్ కళాశాలలో అధ్యాపకుడిగా సేవలు అందించడంతో పాటు విదేశాల్లో కూడా ఆయన సేవలు అందించారని కొనియాడారు.

# వేడుకగా రాళ్లగంగమాంబ ఉత్సవాలు

**గుడుపల్లె:** మండలంలోని శ్రీరాళ్లగంగమాంబ ఆలయంలో వారం రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా అమ్మవారు సోమవారం హంసవాహనంపై విహరించారు. విద్యుత్ దీపాలు, పుష్పాలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హంసవాహనంపై అమ్మవారు భక్తులను కటాక్షించారు. మంగళవాయిద్యాల నడుమ అమ్మవారి ఊరేగింపు సాగింది. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల వినోదం కోసం ఆలయ ఆవరణలో కీలు గుర్రాలు, పండరి భజనలు, హరికథలు నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాలతో పాటు సరిహద్దులోని తమిళనాడు, కర్ణాటక నుంచి పశువులను తీసుకొచ్చి క్రయవిక్రయాలు సాగించారు. ఇందు కోసం ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.


హంసవాహనంపై విహరిస్తున్న అమ్మవారు

## విద్యుత్ సమస్యలకు పరిష్కారం

**పుంగనూరు:** పుంగనూరులో విద్యుత్ కష్టాలు తీర్చేందుకే రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శ్రీకారం చుట్టారని, ఇందులో భాగంగా సబ్‌స్టేషన్ల నిర్మాణం జరుగుతోందని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని గోపిశెట్టిపల్లె గ్రామంలో సుమారు రూ.2 కోట్లతో నిర్మిస్తున్న 33 కేవీ సబ్‌స్టేషన్ పనులకు ట్రాన్స్‌కో ఈఈ విజయన్, డీఈఈ రవి, సర్పంచ్ రాజారెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. పుంగనూరు మండలంలో 9 సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని తెలిపారు. అలాగే చదళ్ల వద్ద 135 కేవీ సబ్‌స్టేషన్ పనులు కూడా జరుగుతున్నాయన్నారు. పట్టణ, మండల వాసులకు పూర్తిగా విద్యుత్ కష్టాలు తీరిందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పుంగనూరు నియోజకవర్గం అభివృద్ధి పరుగులు తీస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ ధనుంజయమూర్తి, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, సచివాలయల కన్వీనర్ కొత్తపల్లె చెంగారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు జయరామిరెడ్డి, దేశిదొడ్డి ప్రభాకర్‌రెడ్డి, చంద్రారెడ్డి యాదవ్, రెడ్డెప్ప, రాజశేఖర్, రమణ, నంజుండప్ప, తదితరులు పాల్గొన్నారు.


గోపిశెట్టిపల్లెలో సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ

## విశ్రాంత ఉపాధ్యాయుడు శీనప్ప మృతి

**చౌడేపల్లె:** విశ్రాంత ఉపాధ్యాయుడు శీనప్ప (85) ఆదివారం రాత్రి మృతి చెందారు. ఆయన చౌడేపల్లె ఉన్నత పాఠశాలలో కొన్నేళ్ల పాటు విధులు నిర్వహించారు. ఆయన మరణ వార్తతో పూర్వ విద్యార్థులు, వివిధస్థాయిలో ఉన్న అధికారులు, ప్రజాప్రతినిధులు పుంగనూరులోని తాటిమాకులపాళెంలో ఉన్న శీనప్ప నివాసం వద్దకు చేరుకున్నా రు. అంతిమ వీడ్కోలు పలికి సంతాపం తెలిపారు.

## మే 13న జాతీయ లోక్‌అదాలత్

**పుంగనూరు:** రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ మేరకు మే 13న జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్‌జడ్జి వాసుదేవరావు తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా అన్ని రకాల కేసులను పరిష్కరిస్తామన్నారు. క్షక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ట్రాక్టర్ సీజ్

**పలమనేరు:** మండలంలోని కూర్మాయి నుంచి పట్టణానికి చింత దుంగలతో వస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎఫ్ఆర్వో నయీమ్‌అలీ సోమవారం తెలిపారు. గ్రామానికి చెందిన జి.శ్రీనివాసులు రెడ్డి ఎలాంటి అనుమతులు లేకుండా కలపను తరలించడంపై విచారిస్తున్నామని చెప్పారు.

## 20 లీటర్ల సారా స్వాధీనం

**రొంపిచెర్ల:** మండలంలోని గానుగచింత పంచాయతీ మద్దిపట్లవారిపల్లె క్రాస్ వద్ద 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు పులిచెర్ల సెబ్ ఎస్ఐ మునీశ్వరనాయుడు తెలిపారు. కేవీపల్లె మండలం జిల్లెలమందకు చెందిన నాగరాజును అరెస్టు చేసినట్లు చెప్పారు. నిందితుడిపై కేసు నమోదు చేశారు.

# దుకాణదారులు నిబంధనలు పాటించాల్సిందే

**సదుం:** ఎరువులు, పురుగుల మందు దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఏడీఏ శివకుమార్ అనానరు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో దుకాణదారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. దుకాణాల్లో తప్పనిసరిగా ధరల పట్టికను ప్రదర్శించాలని, యూరియాను 5 బస్తాలకు మించి ఇవ్వరాదని తెలిపారు. పోష్ మిషన్ ద్వారా రశీదులు ఇవ్వాలన్నారు. ఏఓ హరి ప్రసాద్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.


సూచనలిస్తున్న ఏడీఏ శివకుమార్

## భూ హక్కు సర్వే రాళ్ల ఏర్పాటు

**శాంతిపురం:** భూ వివాదాల నియంత్రణ, రెవెన్యూ రికార్డుల ఆధునీకరణ కోసం నిర్వహిస్తున్న జగనన్న శాశ్వత భూ హక్కు సర్వేలో భాగంగా సర్వే రాళ్ల ఏర్పాటును అధికారులు ప్రారంభించారు. కడపల్లి పంచాయతీలో సోమవారం అధికారులు, నాయకులు పూజలు చేసి సర్వే రాళ్లు నాటడాన్ని లాంఛనంగా మొదలు పెట్టారు. కార్యక్రమంలో తహసీల్దార్ లోకేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, ఎంపీటీసీ సభ్యుడు ఆర్ముగం, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ మురుగేష్, మండల సర్వేయర్ సద్దాం, వీఆర్వో యోగి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న అధికారులు, నాయకులు

# పంచపల్లకి సేవ

**రామకుప్పం:** మండల కేంద్రంలోని శ్రీఅన్నపూర్ణాంభ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం పంచ పల్లకి సేవ వైభవంగా జరిగింది. రాత్రి విఘ్నేశ్వరస్వామి, కాశీవిశ్వేశ్వరస్వామి, గంగమాంబ అమ్మవారు, కోదండరామస్వామి, సల్లాపురెమ్మ పుష్పపల్లకీలపై రామకుప్పం పురవీధుల్లో విహరించారు. మేళతాళాలు, సంప్రదాయ నృత్యాల మధ్య పుష్పపల్లకీలు ముందుకు సాగాయి. ఎమ్మెల్సీ భరత్, రెస్కో చైర్మన్ సెంథిల్, కుప్పం మున్సిపల్ చైర్మన్ సుధీర్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి, పార్టీ కోకన్వీనర్ చంద్రారెడ్డి దర్శించుకున్నారు.

# జగనన్నే మా భవిష్యత్తుకు విశేష స్పందన


పలమనేరులో ఇంటికి స్టిక్కర్ అంటిస్తున్న నాయకులు


పలమనేరు మండలం జల్లిపేటలో..


పెద్దపంజాణి: నిడిగుంటలో..

**పలమనేరు:** మున్సిపాలిటీతో పాటు మండలంలోని పలు సచివాలయాల పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. ఆయా సచివాలయాల కన్వీనర్లు, పార్టీ శ్రేణులు, గృహసారథులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజా మద్దతు కోరారు. వారి సమ్మతి మేరకు ఇళ్లకు స్టిక్కర్లు అంటించారు. ఐదు ప్రశ్నలను అడిగి వారి అభిప్రాయాలు సేకరించారు. మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో కౌన్సిలర్లు మురళీకృష్ణ, శ్యామ్‌సుందర్‌రాజు, రాజేష్, నాగరాజు, హయాత్‌బాషా పాల్గొన్నారు. రూరల్ మండలం జల్లిపేటలో మండల కన్వీనర్ బాలాజీ నాయుడు, ఆస్పత్రి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, కొలమాసనపల్లిలో మనోజ్, మొరంలో వైస్ ఎంపీపీ గజేంద్ర పాల్గొన్నారు.

**పెద్దపంజాణి:** మండలంలోని శంకర్రాయలపేట, శివాడి, నిడిగుంట, ముదరంపల్లి, చామనేరు సచివాలయాల పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జరిగింది. ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ఇంటింటికీ వెళ్లి పథకాల లబ్ధిని వివరించారు. వైస్ ఎంపీపీ జీడీబాబు, ఏఎంసీ డైరెక్టర్ సురేష్, సర్పంచ్ సుబ్రమణ్యంరెడ్డి, కన్వీనర్లు ఆంజప్ప, మల్లికార్జున రెడ్డి, విశ్వనాథరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

**బైరెడ్డిపల్లె:** ముఖ్యమంత్రి జగనన్న పాలనలో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి అన్నారు. బైరెడ్డిపల్లె–2, తీర్థం, బేలుపల్లె, నెల్లిపట్ల సచివాలయ పరిధిలో పర్యటించారు.

**సోమల:** సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యమని వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు, ఎంపీటీసీ సభ్యుడు నాగభూషణంరెడ్డి అన్నారు. పొదలగుంటపల్లె పంచాయతీలో సర్పంచ్ జయరాంతో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఉప్పరపల్లెలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గంగాధరం, కందూరులో ఎంపీపీ ఈశ్వరయ్య, సోమలలో వైస్ ఎంపీపీ ప్రభాకర, నెల్లిమందలో ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ సయ్యద్‌బాషా పాల్గొన్నారు. కార్యక్రమాల్లో జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు, సచివాలయ కన్వీనర్లు సిద్దయ్య, మనూరాయల్, శ్రీనివాసులు, సురేంద్ర, గుట్ట కేశవ, శ్రీరాములు, తాతమల్లయ్య పాల్గొన్నారు.

**రొంపిచెర్ల:** ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో బొమ్మయ్యగారిపల్లె, మోటుమల్లెల పంచాయతీల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కోటా వెంకటరమణ, సైపూల్లాఖాన్, ఎం.కుమార్, రవికుమార్, శ్రీనాథనాయుడు పాల్గొన్నారు.

**పుంగనూరు:** ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ నాగరాజారెడ్డి, సచివాలయ కన్వీనర్ కొత్తపల్లె చెంగారెడ్డి ఆధ్వర్యంలో జనన్నే మాభవిష్యత్తు ...మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. సెల్‌ఫోన్లకు, ఇంటికి స్టిక్కర్లు అంటించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు జయరామిరెడ్డి, గురివిరెడ్డి, శివకుమార్, చంద్రారెడ్డి యాదవ్, రమణ పాల్గొన్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలో చైర్మన్ అలీమ్‌బాషా, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, రాయలసీమ జిల్లా మైనార్టీ సెల్ ఇన్‌చార్జ్ ఫకృద్దిన్‌షరీఫ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పార్టీ నాయకులు ఇఫ్తికార్‌అలీ అహమ్మద్, శ్రీనివాసులు, రమణ, రాజేష్, సురేష్, మురళి, జావీద్ పాల్గొన్నారు.

**సదుం:** పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్న పథకాలు అందరికీ ఆదర్శమని జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి తెలలిపారు. సచివాలయం–2 పరిధిలో ఆయన పాల్గొన్నారు. సర్పంచ్ ఉషారాణి, నాయకులు ప్రకాష్‌రెడ్డి, వెంకటస్వామి, శివారెడ్డి, షబ్బీర్ పాల్గొన్నారు.

**పులిచెర్ల(కల్లూరు):** ఎల్లంకివారిపల్లెలో జరిగిన కార్యక్రమంలో నాయకులు విరూపాక్షి జయచంద్రారెడ్డి, సైపుల్లా, క్రిష్ణమూర్తి, రాజమూర్తి, మునిరత్నం, ఆనంద, శ్రీనివాసులు రెడ్డి యశ్వంత్ రెడ్డి పాల్గొన్నారు.


బైరెడ్డిపల్లెలో..


సోమల: పెద్ద ఉప్పరపల్లెలో..


రొంపిచెర్ల: బొమ్మయ్యగారిపల్లె పంచాయతీలో..


పుంగనూరు: బండ్లపల్లెలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి


పుంగనూరులో జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము


సదుంలో జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి

## ప్రణాళికాబద్ధంగా విజయవంతం చేయాలి

**సదుం:** నియోజకవర్గంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు ప్రణాళికాబద్ధంగా విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి సూచించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 21వ తేదీ వరకు తప్పనిసరిగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు సమన్వయంతో పాల్గొనాలని తెలిపారు. ప్రతి లబ్ధిదారుని ఇంటి వద్ద పది నిమిషాలు కేటాయించాలన్నారు. వారి అనుమతితో స్టిక్కర్లను అతికించాలన్నారు. కార్యక్రమంలో లోటుపాట్లపై నివేదిక అందించాని కోరారు. కార్యక్రమం అనంతరం మంత్రి, ఎంపీ సమీక్షించి చర్యలు తీసుకుంటారని చెప్పారు. సచివాలయాల మండల కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి, వెంకటస్వామి, ఏఎంసీ వైస్ చైర్మన్ శివారెడ్డి, దామోదరరెడ్డి పాల్గొన్నారు.